# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 292 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.09.02.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాడు : తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క





**ములుగు నివాస్ న్యూస్ ఫిబ్రవరి 8**

ములుగు మండలం ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాల స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమన్వయం తో పని చేయాలి 10 యేండ్లు పాలించిన కేసీఆర్ తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిండు. రైతును రాజు చేయాలన్న లక్ష్యం తో కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ చేసింది రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క ఈరోజు ములుగు మండలం లోని ఇంచేర్ల ఎంఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ గారి అధ్యక్షతన నిర్వహించిన ములుగు, వెంకటాపూర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు ముఖ్యమంత్రి రేవంతరెడ్డి అభివృద్ధి, సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు నేను మంత్రి అయిన నాటి నుండి ఇప్పటి వరకు ములుగు నియోజక వర్గం లో సుమారు 30 కోట్ల సీడీఎఫ్ నిధులతో దళిత గిరిజన వాడల్లో సిసి రోడ్స్ డ్రైనేజీలు కల్వర్టు లు మంజూరు చెయ్యడం జరిగిందని అదే విధంగా ములుగు నూతన బస్ స్టాండ్ ఏటూరు నాగారం లో బస్ డిపో కు నిధులు 80 కోట్ల రూపాయలతో టూరిజం డెవలప్మెంట్ పంచాయితీ రాజ్ శాఖ నుండి బిటి రోడ్లకు సుమారుగా 310 కోట్ల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని ఇలా అనేక రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా ద్రుష్టికి తీసుకురావాలిని సీతక్క అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కానీ ఎక్కడా మాట్లాడకూడదు పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీట్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇవ్వడం జరుగుతుంది అని రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని, రూ.కోట్లు ఉన్న ఆసాములకు మాత్రం రైతు బంధు సాయం ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతికి దృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటగా ఉన్నట్లుందని మంత్రి వర్యులు సీతక్క గారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 26 ఏళ్ల తర్వాత ఢిల్లీ చరిత్ర తిరగరాసిన నరేంద్ర మోడీ!



**న్యూ ఢిల్లీ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 8**

ఢిల్లీ ఎన్నికల ఫలితాల మధ్య బిజెపి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో బీజేపీ ఢిల్లీకి వస్తుంది అనే కొత్త పోస్టర్ ను షేర్ చేసింది, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా ఈరోజు సాయంత్రం ఏడు గంటలకు భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయానికి చేరుకొని ఢిల్లీలోని పార్టీ కార్యకర్తలు ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరూ ఊహించని విధంగా భారతీయ జనతా పార్టీ బీజేపీ ఘన విజయం సాధించింది. 12 ఏళ్ల ఆమ్ఆద్మీ పార్టీ పాలనకు ఢిల్లీ ప్రజలు చరమగీతం పాడారు. తాజా సమాచారం మేరకు 70 అసెంబ్లీ స్థానాలకు గాను 47 స్థానాల్లో భారతీయ జనతా పార్టీ బీజేపీ 23 స్థానాల్లో ఆమ్ఆద్మీ పార్టీ ఏ పి పి అభ్యర్థులు లీడ్‌లో కొనసాగుతున్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ ఏకంగా 47 శాతం ఓట్ షేర్ సాధించి అగ్ర స్థానంలో నిలిచింది. ఆప్ ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదం గట్టిగానే పని చేసింది. ఎన్నడూ లేనివిధంగా బీజేపీ కి దళిత, ఓబీసీ ఓటర్లు మద్దతు లభించింది. మరోవైపు ఆమ్ఆద్మీ, కాంగ్రెస్ పార్టీ లు విడివిడిగా పోటీ చేయడం వల్ల బీజేపీ లాభ పడిందని రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రా యాలను వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వండి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 8**

కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యం లో పోలింగ్ సిబ్బందిని నియమించు కోవాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. జీపీలు, ఎంపీపీలు, జడ్పీల ఎన్నికల నిర్వహణకు సంబంధిం చి ఒక్క రోజు శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళి క రూపొందించాలని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు సూచించిం ది. ఇప్పటికే హైదరాబాద్ లో ఎస్ఈసీ మాస్టర్ ఆఫ్ ట్రైనర్లు, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ నిర్వహించింది. జిల్లాకు పది మంది చొప్పున ట్రైనర్స్ ఆఫ్ ట్రైన్సర్ (టీవోటీ)లు శిక్షణకు హాజర య్యారు. వీరు జిల్లాలోని రిటర్నింగ్ అధికారులతో పాటు పంచాయతీలు, మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా ప్రజా పరిషత్‌ల పీవోలు, ఏపీవోలకు శిక్షణ ఇవ్వను న్నారు. అంతేకాకుండా, ఎన్నికల నిర్వహణకు రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, ఇతర అధికారులు, బాధ్యులను నియమించాలని కోరింది. శిక్షణ పొందిన ట్రైనర్లతో జిల్లా, మండల, గ్రామస్థాయి పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించింది.

## అయోధ్య బాలరాముడి దర్శన వేళలో స్వల్ప మార్పులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 8**

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామ మందిరానికి భక్తులు పోటెత్తారు. ఓ వైపు ప్రయా గ్‌రాజ్‌లో కుంభమేళాకు వచ్చే కోట్లాది మంది భక్తుల రాకతో కిక్కిరి సిపోయింది. ఇంకోవైపు రాముడి దర్శనం కోసం అయోధ్యకు పోటెత్తారు. ఇలా భక్తుల రాకతో తీవ్ర రద్దీ ఏర్పడింది. ఈ నేపథ్యంలో శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు కీలక నిర్ణయం తీసుకుంది. బాల రాముడి ఆలయ దర్శనం వేళల్లో స్వల్ప మార్పు చేసింది. ఇకపై ఉదయం 6గంటల నుంచే భక్తులకు బాల రాముడి దర్శన భాగ్యాన్ని కల్పించనున్నారు. ప్రస్తుతం ఉదయం 7గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తుండగా.. దీన్ని గంట ముందుకు జరపడం ద్వారా ఇక నుంచి ప్రతిరోజు ఉదయం 6గంటల నుంచి రాత్రి 10గంటల వరకు భక్తులను అనుమతిం చనున్నారు. ఇకపై ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు భక్తులకు ఆలయం తెరిచి ఉంటుం దని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తెలిపింది. ఉదయం 4 గంటలకు 'మంగళ ఆరతి' జరుగు తుంది. ఆ తర్వాత ఆలయ తలుపులు కొద్దిసేపు మూసివేయబడతాయి ఉదయం 6 గంటలకు 'శృంగర్ ఆరతి' జరుగు తుంది. ఇది ఆలయం ప్రజల కోసం తెరవబడ టానికి గుర్తుగా ఉంటుంది. మధ్యాహ్నం 12 గంటలకు "రాజ్‌భోగ్' నైవేద్యం సమర్పించబడుతుందని.. ఆ సమయంలో భక్తులకు దర్శనం అనుమతిస్తామని ఆలయ



ట్రస్ట్ తెలిపింది. సాయంత్రం 7 గంటలకు 'సంధ్యా ఆరతి' నిర్వహించ నున్నారు. ఆ సమయంలో ఆలయ తలుపులు 15 నిమిషాలు మూసివేయబడి తిరిగి తెరవబడతాయి. 'శాయన ఆరతి' రాత్రి 9.30 గంటలకు బదులుగా రాత్రి 10 గంటలకు నిర్వహించ బడుతుంది. ఆ తర్వాత రాత్రికి ఆలయం మూసివేయబడుతుంది.

## తెలంగాణలో కొత్త రేషన్ కార్డులకు బ్రేక్..ఎన్నికల కమిషన్ క్లారిటీ

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్ : తెలంగాణలో కొత్త రేషన్ కార్డులకు బ్రేక్ అంటూ వస్తున్న వార్తలపై ఎన్నికల కమిషన్ క్లారిటీ ఇచ్చింది. ఆ వార్తలు నిజం కాదని తేల్చి చెప్పింది. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులను, తప్పుల సవరణను నిలివేస్తున్నామంటూ తాము ఆదేశాలు జారీ చేస్తున్నట్టు కొన్ని న్యూస్ చానల్స్ ప్రచారం చేస్తున్నాయని.. తాము ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదని ఈసీ క్లారిటీ ఇచ్చింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పలు వార్తా సంస్థలు కథనాలు ప్రసారం చేయగా.. దీనిపై వివరణ ఇస్తూ ఈసీ ప్రకటన జారీ చేసింది. కాగా తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం ఏడాదిగా ప్రజలు ఎదురు చూస్తున్నారు. దీంతో ప్రభుత్వం శుక్రవారం గుడ్ న్యూస్ తెలిపింది. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. గత నెల 26న గ్రామ సభల్లో దరఖాస్తు చేయని వారు కూడా మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని అటు పౌరసరఫరాల శాఖ సైతం ప్రకటించింది.






## ఈనెల 10.న కొడంగల్ లో కేటీఆర్ రైతు సభను విజయవంతం చెయ్యండి.

### రామలింగం తెలంగాణ ఉద్యమకారుడు



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం తెలంగాణ ప్రజలు కాదు ఢిల్లీ ప్రజలు రేవంత్ మీ అబద్ధాలు అక్కడ నడవలేదు గుర్తుపెట్టుకో తెలంగాణ రాష్ట్రంలో అధికారం రాకముందు హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి ఢిల్లీ ఎన్నికల్లో తను ఎక్కడైతే పార్టీ ప్రచారంలో పాల్గొన్నాడు ఆ అభ్యర్థులందరూ నేడు ఓటమిపాలయ్యారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రాంతాన్ని పూర్తిగా అబద్దాలతో భ్రష్టు పట్టించి ఏదో చేద్దామని అనుకొని నేడు వాళ్ళ పార్టీ నాయకులు అంతా ఎవరికి వారే యమునా తీరు అన్నట్లు ఉన్నారు దీన్ని తెలంగాణ ప్రజలు బాగా గమనించి అలాగే ఢిల్లీ ప్రజలు కూడా ఇలాంటి అబద్ధపు హామీలను గ్రహించి ఈరోజు సున్నా రిసల్ట్ ఇవ్వడం వారి పాలనకు నిదర్శనమని ఆయన అన్నారు రాబోవు తెలంగాణ ప్రాంతంలో మీ ఆరు గ్యారెంటీలు అమలు చేయని యెడల తెలంగాణ ప్రజలంతా మిమ్మల్ని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తుగా ఓడించి కేసీఆర్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ఆయన ధిమా వ్యక్తం చేశారు ఈనెల 10 తారీఖున కొడంగల్ లో తెలంగాణ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ పర్యటనను మక్తల్ నారాయణపేట నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు దిగ్విజయం చేయాల్సిందిగా కోరడం జరిగింది రైతు దీక్షలో నారాయణపేట జిల్లా రైతులంతా కూడా పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సుల్తాన్ మైముద్ ఉన్నారు

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




సంగారెడ్డి, ఫిబ్రవరి 08, నివాస్ న్యూస్

సంగారెడ్డి మండలం కల్బగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ గారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలని, సమాజంలో మంచి పేరు సంపాదించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, విరాజ్ రెడ్డి, వీణకుమారి, పవన్ జీత్ కౌర్, శైలజ, ఆఫీస్ సిబ్బంది హామీద, ప్రవీణ్, రాహుల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## దత్త సాయి బాలాజీ రైస్ మిల్లులో తనిఖీలు




నివాస్ న్యూస్ నర్సంపేట

ఖానాపూర్ మండలం లోని అశోక్ నగర్ లో గల దత్తసాయి, బాలాజీ రైస్ మిల్లులను విజిలెన్స్ ఎస్పీ శశిధర్ రాజు నేతృత్వంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా అధికారులు మిల్లులలో ధాన్యం నిల్వలను పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు.ఇట్టి తనిఖీల లో విజిలెన్స్ ఓఎస్డీ లు ప్రభాకర్,శ్రీధర్ రెడ్డి,డీఎస్పీ శేఖర్ రెడ్డి దుగ్గొండి సీఐ సాయి రమణ, ఖానాపూర్ ఎస్ ఐ రఘుపతి, సివిల్ సప్లై డిటి సంధ్యారాణి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నూతన లలిత జ్యూయలరీ షోరూం ను ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్..





నివాస్ న్యూస్ ప్రతినిధి

ది.08.02.2025 ఖమ్మం నగరంలోని వైరా రోడ్ నందు 42వ డివిజన్ లో నూతన జ్యూయలరీ షోరూం ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని షోరూం ను సందర్శించారు..

## నూతనంగా లలితా జ్యువెలరీని ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి








ఖమ్మం జిల్లా :-నివాస్ న్యూస్ ప్రతినిధి :

తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం వైరారోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లలితా జ్యువెలరీని ప్రారంభించారు. వీడియోస్ కాలనీలోని రామాలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం నగరంలోని బల్లేపల్లిలో గల ఆరోగ్య మాత చర్చి, ఎస్ఆర్ గార్డెన్స్, ఖమ్మం రూరల్ మండలంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్, రాం లీలా ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఆత్మకూరు పట్టణంలో సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు



నివాస్ న్యూస్ ప్రతినిధి

భారతదేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘనవిజయం .బిజెపి మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఫ్లోర్ లీడర్ అశ్విన్ , తమ్మాలి విజయ్ విష్ణువర్ధన్ రెడ్డి అనిల్ కుమార్ గౌడ్ ,బీజేవైఎం కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ ,మండ్ల సూరి వెంకట్ రాములు ఆనంద్ కావలి మల్లేష్ ,ఎద్దుల ఎల్లన్న, ఆంజనేయులు ముదిరాజ్ , కిసాన్ మోర్చా అధ్యక్షులు మహేందర్ రెడ్డి వడ్డే నరసింహ కొండాపురం రాము సమ్మద్ , వెంకట్ రాములు , బాలకృష్ణ , రాము , బాలు లక్ష్మణ లక్ష్మణ్ యాదవ్ , సాయి యాదవ్, బాలరాజు, నీలా రెడ్డి, భాస్కర్, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తాడ్వాయి వాసికి కవితా పురస్కారం

నివాస్ న్యూస్ ప్రతినిధి

తాడ్వాయి (నర్సింగాపూర్) మండల కేంద్రానికి చెందిన ధార శ్రీకాంత్ చేసిన "గెలుపు" కవితకు జాతీయ స్థాయి పోటీల్లో పురస్కారం లభించింది. రాష్ట్రంలోని సాహితీ సమస్త అక్షరాలతో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలో కృషి అనే అంశంపై జాతీయ కవితల పోటీలు నిర్వహించారు. ఇందులో శ్రీకాంత్ రాసిన "కవిత, గెలుపు" అనే కవితా పురస్కారానికి ఎంపికవగా.. ఈ నెల 9న ఖమ్మంలో జరిగే జడ్పీ మీటింగ్ సమావేశాల్లో పురస్కారాన్ని అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తన రచనలు, గుర్తించి పురస్కారం ఇచ్చిన సాహితీ కళా సమితికి యువ కవి ధారా శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

## విశాఖ ఉక్కును సేల్ లో విలీనం చేయాలి విశాఖ స్టీల్ ఎంప్లాయిస్ కాంగ్రెస్ ఐ ఎన్ టి యు సి

గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 8

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 1458వ రోజుకు చేరుకున్నాయి. కార్మికుల కొరత ఇబ్బంది ఉన్నప్పటికీ గతము కంటే మెరుగైన ఉత్పత్తి సాధించడంలో విశాఖ ఉక్కు కార్మిక వర్గం అహర్నిశలు శ్రమించి శక్తి సామర్థ్యాలను ధారబోసి ఉత్పత్తి రికార్డు స్థాయిలో సాధించడం గర్వించదగ్గ పరిణామమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీతో ఉక్కు ఉద్యోగులు ఊపిరి పీల్చుకున్నప్పటికీ ఇచ్చిన ప్యాకేజీని అప్పులు తీర్చడానికి పరిమితం చేస్తు షరతులు విధించడం చాలా బాధాకరం విషయమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఐఎన్టీయూసీ రథసారథి మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ గత ఐదు నెలలగా జీతాలు లేక కార్మికులు నాన అవస్థలు పడుతూ ఉంటే కూటమి ప్రభుత్వం నాయకులు నిమ్మక నీరెత్తినట్టు వ్యవహరించడం చాలా బాధాకరం విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీసీ అధ్యక్షులు పీవీ రమణమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ కారు రమణ, ప్రచార కార్యదర్శి నడిపూరు వెంకన్న, యూజ్ అధ్యక్షులు బీ కామేశ్వరరావు కోరుబిల్లి అప్పారావు తదితర నాయకులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.




## రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ బిజెపి ఘనవిజయం జోష్యం చెప్పారు

### సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయవాది పిట్ట శ్రీనివాసరావు రెడ్డి

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 8

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, తెలంగాణా రాష్ట్రంలో ఘన విజయం సాధించి తీరుతుందని బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు , హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. బీజేపీ ప్రతీ కార్యకర్త ,ఛత్ర పతి శివాజీ మహారాజ్ లాగా పోరాడి వచ్చే గ్రామ పంచాయతీ , జెడ్ పి.టి సీ.ఎంపీటీసీ, జిల్లా పరిష త్ ఎన్నికలలో అధ్యధి క స్థానాలు గెలిచి బీజేపీ డిల్లీ పెద్దలు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, కి , హెూమ్ మంత్రి అమిత్ షా,కి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా,కి , కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి కి బండి సంజయ్ కి బహుమతి , గిఫ్ట్ గా అందజేయాలని పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. డిల్లి లో అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సి సో డి యా ఓటమి లో లిక్కర్ కేసు కుంభ కోణం వాసన కొట్టిందని , అవినీతి పరులను డిల్లి ప్రజలు ఓడించారని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్న రు అని తెలిపారు. . గత పార్లమెంట్ ఎన్నికల్లో 8 ఎంపీ సీట్లు గెలుచుకుని బీజేపీ తెలంగాణా రాష్ట్రంలో బలపడి నదని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రత్యేక కృషి చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటెల రాజేందర్ ధర్మ పురి అరవింద్, రఘునందన్ రావు, డీకే అరుణ, జి. నగేష్ ల సమిష్టి కృషితో పార్ల మెంట్ ఎన్నికలలో బీజేపీ అధిక సీట్లు గెలిచారని. 8 ఎంపీ సీట్లు గెలిచి బీజేపీ డిల్లీ పెద్దలు ప్రధాని నరేంద్ర మోడీకి హెూమ్ మంత్రి అమిత్ షా, కి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కి గిఫ్ట్ ఇచ్చారని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. నరేంద్ర మోడీ, సమర్ధ నాయకుడు అని మరో మారు నిరూపించు కోవడం జరిగింది అని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు.




## సిద్ధంశెట్టి జయలక్ష్మి సంవత్సరికం కార్యక్రమం కు హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి



ములుగు మంగపేట నివాస్ న్యూస్ ఫిబ్రవరి 8

శనివారంరోజు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి /స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి. ధనసరి సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్నా, అదేశానూసారం మంగపేట మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం, మాతృమూర్తి జయలక్ష్మి , సంవత్సరికం కార్యక్రమనికి హాజరై పూలమాల వేసి నివాళ్లు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో. జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా కార్యదర్శి మసిరెడ్డి వెంకట్ రెడ్డి, తుడి భగవాన్ రెడ్డి,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావ్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చదా మల్లయ్య,బీసీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదాయతుల్లా,మండల ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్,గ్రామ

కమిటీ అధ్యక్షులు సయ్యద్ హుసేన్, మండల సీనియర్ నాయకులు. పచ్చ శేషగిరి రావ్, మండవ రామకృష్ణ, పైగిడిపల్లి వెంకటేశ్వర్లు,గంగినేని శేషగిరి, పల్లె శోభన్,తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి అండగా ఉంటాం..

నివాస్ న్యూస్ ప్రతినిధి తొగుట. మాదారం నర్సయ్య కుటుంబానికి అండగా ఉం టామని మండల మాజీ వైస్ యంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కాన్గల్ గ్రామానికి చెందిన మాదరం యేసెబ్ తండ్రి నర్సయ్య 70 గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. వారి కుటుంబానికి మాజీ మండల వైస్ యంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి 50 కేజీల బియ్యాన్ని బీఆర్ఎస్ నాయకులతో పంపించారు. వారు మాట్లాడుతూ గత కొన్ని సంత్సరాల క్రితం నర్సయ్య గ్రామ పంచాయతీ కార్మికునిగా పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు లింగు పల్లి బాలరాజు, సీనియర్ నాయకుడు మాధారం ప్రశాంత్, నర్సింలు, శివ తదితరులు ఉన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత

బెజ్జంకి : మండల పరిధిలోని చీలాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో 2008-09 పూర్వ విద్యార్థులు చేయూతనందించారు.శుక్రవారం పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం సుమారు రూ.25 వేల విలువైన నీటి శీతలికరణ యంత్రం అందజేశారు.పూర్వ విద్యార్థులు పైడి నాగరాజు, ఎండీ అజారుద్దీన్,పంతం మనోజ్, బండిపెల్లి ప్రవీణ్, శ్రీరాముల హరీష్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శానగొండ శరత్, బీవీఎఫ్ నాయకుడు నిషాని సురేశ్, బోధన సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ పుప్పాల శ్రీనివాస్ అరెస్ట్



నివాస్ న్యూస్ ప్రతినిధి

విదేశీ మద్యం, లగ్జరీ కార్లు, కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్న ఏసీబీ దాదాపు రూ.5.29కోట్లకుపైగా ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు గుర్తింపు ఆదాయానికి మించి భారీగా ఆస్తులు కూడబెట్టారన్న అభియోగాలు రావడంతో సోదాలు

## ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం




ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 8

27 ఏళ్ల తర్వాత ఢిల్లీ కోటపై బీజేపీ జెండా 12 ఏళ్ల ఆమ్‌ఆద్మీ పార్టీ పాలనకు ఫుల్‌స్టాప్ ఓటమిపాలైన పలువురు ఆప్ అగ్ర నేతలుల మూడోసారి కూడా ఖాతా తెరవని కాంగ్రెస్

## శ్రీహరి కృపతో మీ ఇంట సుభిక్షం, ఆరోగ్యం ఆనందం నిండి ఉండాలి : కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశి రెడ్డి





గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 8

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 74 వ వార్డు సిద్దేశ్వరం గ్రామంలో వెలసియున్న రామాలయంలో భీష్మ ఏకాదశి పూజలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా వార్డు కార్పొరేటర్ తిప్పల వంశిరెడ్డి పాల్గొని ముందుగా రామాలయం గుడిలో పూజలు ప్రారంభించి వంశి రెడ్డి మాట్లాడుతూ భీష్మ ఏకాదశి పర్వదినం రోజున పూజలు జరిపించుకోవడం ఎంతో విశేషమని సిద్దేశ్వరం గ్రామంలో కొలువైన్న రామాలయం గుడిలో ప్రతి సంవత్సరము అతి ఘనంగా పూజలు జరిపించడం నన్ను ముందుగా పిలిచి నాతోటే పూజలు ప్రారంభించడం నాకు ఎంతో సంతోషంగా ఉంది అలాగే భీష్మ ఏకాదశి అనగా శ్రీమన్నారాయణ ప్రత్యేకమైన పూజలు రాములవారు, శ్రీమన్నారాయణ ఆశీస్సులు గ్రామ కమిటీ పైన సిద్దేశ్వరం గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరి పైన ఉండాలని, ఆయురారోగ్యాలతో ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో సిద్దేశ్వరం రామాలయం కమిటీ, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.

## ఢిల్లీకి రాజు ఎవరు?

న్యూ ఢిల్లీ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 8

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోరంగా ఓడిపోతుంది. భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించింది. సుమారు 27 ఏళ్ల తర్వాత దేశరాజధాని ఢిల్లీలో కమలం జెండా ఎగిరింది. బీజేపీ సర్కారు గద్దెనెక్కబోతోంది. అయితే, ఇప్పుడు సీఎం రేస్ లో ఎవరు ఉన్నారనే ఆసక్తి సర్వత్రా నెలకొంది పర్వేష్ వర్మ. ఢిల్లీ బీజేపీలో ముఖ్యమైన నేత. ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ కేజ్రీవాల్ ను ఓడించారు. న్యూ ఢిల్లీ నియోజకవర్గం నుంచి 3వేలకు పైగా ఓట్ల తేడాతో గెలుపొందారు. పర్వేష్ వర్మ.. ఢిల్లీ మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు. కేజ్రీవాల్ ను ఓడించడం అనేది ఆయనకు ప్లస్ పాయింట్ గా మారుతుంది. మాజీ ఎంపీ రమేష్ బిధూరీ. ఆయన ఆప్ సీఎం అతిషీ మీద పోటీ చేశారు. కానీ ఓడిపోయారు. ఢిల్లీ రాజకీయాల్లో ఆయనకు గట్టి పట్టు ఉంది. గుజ్జర్ సామాజికవర్గాన్ని ప్రభావితం చేయగల నేత. ఓద్దైనా ఓపెన్ గా మాట్లాడ తారు. జనాల్లో ఉంటారనే పేరు ఉండడం ఆయనకు ప్లస్. ఓడిపోయినా సరే సీఎంను చేద్దామని బీజేపీ హైకమాండ్ భావిస్తే ఆయనకు కలిసొస్తుంది. బన్సూరీ స్వరాజ్. ఆమె కేంద్ర మాజీ మంత్రి, ఢిల్లీ మాజీ సీఎం దివంగత సుష్మా స్వరాజ్ కూతురు. ఫస్ట్ టైమ్ ఎంపీ. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో న్యూఢిల్లీ లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. సుష్మా స్వరాజ్ కూతురు అనే ప్లస్ పాయింట్ ఉండడం వల్ల ఆమె కూడా రేస్ లో ఉండొచ్చు. కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ పేరు కూడా రేస్ లో కి వచ్చే అవకాశం ఉంది. 2014 నుంచి 2024 వరకు ఆమె కేంద్రమంత్రిగా



చక్రం తిప్పారు. బీజేపీ హైకమాండ్ తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. కానీ 2024 పార్లమెంట్ ఎన్నికల్లో అమేథీ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి కిశోరీ లాల్ శర్మ చేతిలో ఓడిపోయారు. ఇక మరో లీడర్ దుష్యంత్ గౌతమ్. బీజేపీ జాతీయ కార్యదర్శి. కరోల్ బాగ్ నుంచి పోటీ చేశారు. సుదీర్ఘమైన రాజకీయ అనుభవం ఉంది. రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. దళితుడు. ఈ ఈక్వేషన్స్ అన్నీ కలసి వస్తే ఆయన లక్కీగా సీఎం అయ్యే అవకాశాలు లేకపోలేదు. బీజేపీలో పేరున్న మరో ఎంపీ మనోజ్ తివారీ పేరు కూడా పరిశీలనలోకి రావొచ్చు. 2014 నుంచి ఆయన ఈశాన్య ఢిల్లీ లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుస్తున్నారు. ఆయన ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2017లో మున్సిపల్ కార్పొ రేషన్ ఆఫ్ ఢిల్లీ ఎన్నికల్లో పార్టీని విజయపథం వైపు నడిపారు. పూర్వాంచలీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. ఆయన్ను ఎంపిక చేసే అవకాశాలు లేకపోలేదు.

## గుమ్మడిదల డంపు యార్డు కు వ్యతిరేఖంగా ఉద్యమం

**నల్లవల్లి గ్రామస్తులకు మద్దతు తెలిపిన నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్**
**యువజన సంఘాల రాష్ట్ర కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్**
**అంబేద్కర్ యువజన సంఘం జనరల్ సెక్రేటరీ కరుణాకర్**





గుమ్మడిదల: ఫిబ్రవరి 8 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

నల్లవల్లి గ్రామం ప్యారా నగర్ లో ఏర్పాటు చేయదలచిన డంపుయార్డు కు వ్యతిరేఖంగా గ్రామస్తులు చేస్తున్న పోరాటానికి నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. జి.హెచ్.ఎం.సి పరిధిలోని చెత్తను ఇక్కడ తరలించి తమ పచ్చటి పొలాలను పాడు చేసే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరడం జరిగింది. మెట్టుశ్రీధర్ మాట్లాడుతూ ఇప్పటికే పటాన్ చెరు నియోజక వర్గం కాలుష్యకంపెనీలతో సతమతమవుతుందని అనేక గ్రామాలలో మైనింగ్ పేరుతో కొండలను తవ్వి పర్యావరణానికి తీవ్ర నష్టం చేస్తున్నారని ఇదిచాలదన్నట్టు కొత్తగా డంపు యార్డు ఏర్పాటు చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం జి.హెచ్.ఎం.సి కి ఎటువంటు సంబధం లేని ప్రాంతంలో ఆ చెత్తను డంపు చేయడం సరికాదని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. అడవికి మధ్యలో ఆ ప్రాంతం ఉండటం వల్ల ఈ డంపు యార్డు నిర్మాణం ప్రజలకే కాదు వన్య ప్రాణులకు పర్యావరణానికి నష్టం కలిగించే అవకాశం ఉందని వారు అభిప్రాయపడటం జరిగింది ఇప్పటికైనా ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని ప్రజలు అభిప్రాయపడటం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల రాష్ట్ర కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ అంబేద్కర్ యువజన సంఘం జనరల్ సెక్రేటరీ కరుణాకర్ రౌతు నరేష్ నవీన్ సాగర్ అంజి గౌడ్ ఉదయ్ సాగర్ మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## తిరుమలలో అదనపు ఈవో ఆకస్మిక తనిఖీలు



తిరుమల తిరుపతి నివాస్ న్యూస్ ఫిబ్రవరి 8

తిరుమలలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి శనివారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఇందులో భాగంగా లడ్డూ కౌంటర్లు, అగర్బత్తీల స్టాల్స్‌ను సందర్శించి విక్రయాలను పరిశీలించారు. అనంతరం బూందీ పోటును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఫలితాలు మోదీపై ప్రజల విశ్వాసానికి నిదర్శన



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 8

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మోదీ లక్ష్యాలను అందుకోవడంలో ఢిల్లీ పాత్ర కీలకం ఢిల్లీలో బీజేపీ విజయం శుభపరిణామం-పవన్ కల్యాణ్ డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారానే అభివృద్ధి సాధ్యం బీజేపీ హామీలను ప్రజలు నమ్మారు-పవన్ కల్యాణ్ మిత్రపక్ష నాయకులకు అభినందనలు-పవన్ కల్యాణ్

## శ్రీ భూసమేత వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవ పత్రిక ఆవిష్కరణ



బొల్లారం: ఫిబ్రవరి 8 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

శ్రీ భూసమేత వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవ పత్రికను శనివారం ఆవిష్కరించారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ భూసమేత వెంకటేశ్వర స్వామివారి దేవాలయంలో ఈ నెల 17,18,19 తేదీలలో నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవల ఆహ్వాన పత్రికను గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ బ్రహ్మోత్సవలలో అందరు పాల్గొని స్వామివారి కటాక్షం పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.




## 26 మంది నిర్బంధ కార్మికుల విడుదల

నివాస్ న్యూస్ ప్రతినిధి

ముంబయి : పూణె జిల్లాలోని బొగ్గు తయారీ యూనిట్‌లో బంధీలైన 26 మంది కార్మికులను రక్షించినట్లు అధికారులు తెలిపారు. 26మంది కార్మికులతో పాటు వారి కుటుంబసభ్యులతో కలిపి మొత్తం 48 మంది సురక్షితంగా విడుదలయ్యారని అన్నారు. మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లాకు చెందిన కార్మికులను, వారి కుటుంబసభ్యులను నిర్బంధించిన సంగతి తెలిసిందే. పూణెజిల్లా ఇందాపూర్ తహసీల్‌లోని గిర్వి గ్రామంలో తన బొగ్గు యూనిట్ కోసం కలపను తరలించేందుకు 26 మంది కార్మికులను సాయాజీ బండాల్కర్ బంధించినట్లు 'శ్రమజీవి సంఘటన' సంస్థ తెలిపింది. మహిళలు, పిల్లలను నిర్బంధించడంతో పాటు తరచుగా వారితో పొలాల్లో పనిచేయిస్తోందని వెల్లడించింది. సమాచారం అందుకున్న వెంటనే అధికారులతో కలిసి వారిని విడుదల చేయించినట్లు ఆ సంస్థ ప్రకటించింది. బాధితుల ఫిర్యాదు మేరకు యజమాని సాయాజీ బండాల్కర్‌పై బిఆర్ఎస్, లేబర్ యాక్ట్ కింద కేసు నమోదైంది.



## మాజీ మంత్రి విడదల రజిని పై అట్రాసిటీ కేసు నమోదు

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

ఫిబ్రవరి 8 మాజీ మంత్రి విడదల రజినీపై చిలకలూరిపేట పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేశారు. 2019లో సోషల్ మీడియాలో రజినీపై పోస్టు పెట్టినందుకు తనను సీఐ సూర్యనారాయణ ద్వారా హింసించారని పిల్లి కోటి అనే వ్యక్తి ఎస్పీకి ఫిర్యాదుచేశారు. కేసు నమోదు చేయకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం ఆదేశాలతో రజినీ, ఆమె పీఏలతోపాటు అప్పటి సీఐపై కేసు నమోదైంది.



## ఢిల్లీలో ఎన్డీఏ విజయం చరిత్రాత్మకం-చంద్రబాబు




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 8

వాయు కాలుష్యంతో పాటు.. రాజకీయ కాలుష్యంతో ఢిల్లీ వాతావరణం చెడిపోయింది చాలా మంది ఇతర నగరాలకు వెళ్లిపోయారు మోదీపై నమ్మకంతోనే బీజేపీని గెలిపించారు-చంద్రబాబు

## గోల్డెన్ అవర్ కోసం గోల్డెన్ నిర్ణయం




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 8

ఏపీలో ఇటీవల కాలంలో పెరిగిపోతున్న గుండెపోటు మరణాలను నివారించేందుకు కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గుండెపోటు బాధితులను రక్షించే టెక్టి ప్లేస్ ఇంజెక్షన్లను ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించింది. గుండెపోటుకు గురైన వారికి గోల్డెన్ అవర్లో సరైన చికిత్స అందిస్తే ప్రాణాలు నిలబడతాయి. అత్యవసరమైతే రోగికి వెంటనే టెక్టి ప్లేస్ ఇంజెక్షన్ ఇస్తారు. ప్రభుత్వ తాజా నిర్ణయంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## హైదరాబాద్ శివారులో భారీగా గంజాయి పట్టివేత?



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 8

హైదరాబాద్ శివారులోని హయత్‌నగర్‌లో ఈరోజు భారీగా గంజాయి పట్టుబడింది. ఛత్తీస్‌గఢ్ నుంచి హైదరాబాద్‌కు కారులో అక్రమంగా తరలిస్తున్న 14 కిలోల గంజాయిని ఎస్‌టీఎఫ్‌డీ పోలీసులు పట్టుకున్నారు. మహిళతోపాటు ఇద్దరి నిధితులను అరెస్టు చేశారు వారి వద్ద రూ"8,50 లక్షల విలువైన గంజాయి కారును స్వాధీనం చేసుకున్నారు పోలీసులు ఛత్తీస్‌గఢ్, జగదల్ దేవ్ పూర్‌కు చెందిన లేడీడాన్ సునీతాదాస్, కారు డ్రైవర్ ఇస్తియా ఖురేషి, కంకన్ సన అనే నిందితులను అరెస్టు చేశారు. ఈ మేరకు హయత్ నగర్ ఎక్సైజ్ పోలీసులు కేసు వివరాలు శనివారం వెల్లడించారు.

## ప్రజాతీర్పును అంగీకరిస్తున్నా.. ఢిల్లీ ఫలితాలపై రాహుల్ గాంధీ



హైదరాబాద్ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాతీర్పును అంగీకరిస్తున్నట్లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలకు మద్దతుగా నిలిచిన ఓటర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఢిల్లీవాసుల హక్కులను రక్షించేందుకు, ఢిల్లీ అభివృద్ధి కోసం, కాలుష్యం, అవినీతి, ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగిస్తామని రాసుకొచ్చారు. ఈ ఎన్నికల్లోనూ ఢిల్లీలో కాంగ్రెస్ ఖాతా తెరవలేదు.

# కేజ్రీవాల్‌పై గెలిచిన ప్రవేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఎవరు?

**డిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఓటమి పాలయ్యారు.**
**ఆయనపై బీజేపీ అభ్యర్థి ప్రవేశ్ వర్మ విజయం సాధించారు**
**న్యూదిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన కేజ్రీవాల్ మొత్తం 14 రౌండ్ల లెక్కింపు పూర్తయ్యే సరికి 4,089 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు.**
**ప్రవేశ్ దిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు**
**ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ మూడో స్థానంలో నిలిచారు.**
**మొత్తం 14 రౌండ్లపాటు సాగిన లెక్కింపులో బీజేపీ అభ్యర్థి ప్రవేశ్ సాహిబ్ సింగ్ 30,088 ఓట్లు సాధించి 4,089 కేజ్రీవాల్‌పై ఆధిక్యం సాధించారు.**
**కేజ్రీవాల్ మొత్తం 25,999 ఓట్లు సాధించారు.**
**కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు వచ్చాయి. మాజీ సీఎం కుమారుడిగా వచ్చి**
**కేజ్రీవాల్‌పై విజయం సాధించిన ప్రవేశ్ వర్మ పూర్తి పేరు ప్రవేశ్ సాహిబ్ సింగ్.**
**ఆయన తండ్రి సాహిబ్ సింగ్ వర్మ 1996 నుంచి 1998 మధ్య దిల్లీకి ముఖ్యమంత్రిగా పనిచేశారు.**
**మదన్‌లాల్ ఖురానా తరువాత సుమారు రెండున్నరేళ్లు దిల్లీ సీఎంగా పనిచేసిన ఆయన అనంతరం 1999లో ఎంపీగా గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టారు.**
**వాజపేయి ప్రభుత్వంలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు.,భారీ మెజార్టీల నేతగా పేరు.**



ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 8

సాహిబ్ సింగ్ వర్మ కుమారుడైన ప్రవేశ్ దిల్లీ రాజకీయాల్లో చురుగ్గా ఉంటూ 2013లో దిల్లీలోని మహరోలీ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. అనంతరం 2014, 2019 లోక్‌సభ ఎన్నికలలో ఆయన పశ్చిమ దిల్లీ లోక్‌సభ స్థానం నుంచి పోటీచేసి విజయం సాధించారు. 2014లో 2 లక్షల 68 ఓట్ల తేడాతో గెలిచిన ప్రవేశ్ 2019లో 5 లక్షల 78 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిచారు. దీంతో భారీ మెజారిటీలు సాధించే నేతగా బీజేపీలో పేరు సంపాదించారు. పార్లమెంటులో లోక్‌సభ సభ్యుడిగా ఉన్న కాలంలో, ప్రవేశ్ వర్మ పార్లమెంటు సభ్యుల జీతభత్యాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ, పట్టణాభివృద్ధిపై స్టాండింగ్ కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. ఘాటైన వ్యాఖ్యలు చేయడంతో చాలాసార్లు వివాదాల్లో చిక్కుకున్నారు ప్రవేశ్ వర్మ. వివాదాస్పద వ్యాఖ్యలపై వివాదం ప్రవేశ్ వర్మ చేసిన ఘాటైన వ్యాఖ్యల వల్ల చాలాసార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. 2020 దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రవేశ్ వర్మ అరవింద్ కేజ్రీవాల్‌ను "ఉగ్రవాది" అని కూడా పిలిచారు. దీనిని గమనించిన ఎన్నికల సంఘం 24 గంటల పాటు ప్రచారం చేయకుండా ఆయనపై నిషేధం విధించింది. పంజాబ్‌లో రిజిస్టర్ చేసిన వేలాది వాహనాలు దిల్లీలో తిరుగుతున్నాయి" అని వర్మ అన్నారు. ఆ కార్లలో ఎవరెవరు ఉన్నారు? "జనవరి 26 (గణతంత్ర దినోత్సవం) కోసం ఇక్కడ సన్నాహాలు జరుగుతున్నాయి." అని ఇటీవలి ఎన్నికల ప్రచారంలో ప్రవేశ్ వర్మ చేసిన వ్యాఖ్య చాలా వివాదాస్పదమైంది. ఈ ప్రకటనపై అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తీవ్రంగా స్పందించారు. ఇది పంజాబీలను అవమానించడమేనని, దీనికి వర్మ పంజాబీలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. 2025 ఎన్నికల సమయంలో, మహిళా ఓటర్లకు బూట్లు పంపిణీ చేశారని ఆరోపిస్తూ ఎన్నికల సంఘం ప్రవేశ్ వర్మపై ఎన్నికల ప్రవర్తనా నియమావళి కింద కేసు నమోదు చేసింది. ఎన్నికల సంఘం అందించిన సమాచారం ప్రకారం, రజనీష్ భాస్కర్ అనే ఫిర్యాదుదారు న్యాయవాది.... ప్రవేశ్ వర్మకు సంబంధించిన రెండు వీడియోలను ఎన్నికల సంఘానికి పంపారు, దానిపై ఎన్నికల సంఘం కేసు నమోదు చేసింది. ఇటువంటి వివాదాలు ఉన్నప్పటికీ, ప్రవేశ్ వర్మ దిల్లీ రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తిగా కొనసాగారు, ఎన్నికల ప్రచారాలలో దూకుడైన వాక్చాతుర్యానికి, బహిరంగ వ్యాఖ్యలకు పేరుగాంచారు.

# కాంగ్రెస్ పార్టీకి 'గాడిద గుడ్డు' ఇచ్చారు

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 8

డిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించ..డం, కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాకపోవడంపై తెలంగాణలోని రాజకీయ నేతలు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. బీజేపీతోపాటు బీఆర్ఎస్ నేతలు కూడా కాంగ్రెస్ పార్టీ ప్రదర్శనపై సెటైర్లు వేస్తున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గాడిద గుడ్డు మిగిలిందని ఎద్దేవా చేశారు. మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలవడంతో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పాత్ర అమోఘం అని హరీశ్ రావు సెటైర్లు వేశారు. ఇక్కడ హామీలు అమలు చేయకుండా.. ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రన మీకు ఓట్లు పడతాయా? అని ప్రశ్నించారు. మీ గ్యారంటీల నిజస్వరూపం దేశ వ్యాప్తంగా బట్టబయలైందన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆగమాగం చేసిన కులగణన కాంగ్రెస్ పార్టీకి బెడిసికొట్టిందన్నారు హరీశ్ రావు. ఇప్పటికైనా తప్పులు ఒప్పుకుని.. ప్రజలకు క్షమాపణలు చెప్పి కులగణను మళ్లీ నిర్వహించాలన్నారు. అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా చూడాలన్నారు. ఆరు గ్యారంటీలు, ఇక్కడ ఇచ్చిన హామీలు అమలు చేసి అప్పుడు ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం చేసుకోవాలని రేవంత్ రెడ్డికి సూచించారు. లేదంటే మీరు ఎక్కడ అడుగుపెట్టినా ఇవే ఫలితాలు పునరావృతమవుతాయని రేవంత్ రెడ్డినుద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.




కాంగ్రెస్ పార్టీకి గాడిది గుడ్డే

లఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు మెదక్ ఎంపీ రఘునందన్ రావు. అవినీతిలో కూరుకుపోయిన ఆమ్ ఆద్మీ పార్టీ అధికారం కోల్పోయిందన్నారు. ఉచితాలతో అధికారం కౌవసం చేసుకోవచ్చని భావించే రాజకీయ పార్టీలకు ఢిల్లీ ఎన్నికలు ఓ గుణపాఠం అని అన్నారు. ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గాడిద గుడ్డును బహుమతిగా ఇచ్చారంటూ రఘునందన్ రావు ఎద్దేవా చేశారు. తెలంగాణకు కేంద్రం గాడిద గుడ్డు ఇచ్చిందని, పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు గాడిద గుడ్డు ఇచ్చారంటూ తెలంగాణ కాంగ్రెస్ నేతలు గతంలో విమర్శలు చేసిన నేపథ్యంలో ఇప్పుడు వాటికి కౌంటర్లు ఇస్తున్నారు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు. మరోవైపు, తెలంగాణ బీజేపీఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఢిల్లీలో బీజేపీ ఘన విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. దేశ ప్రజలు మోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని.. ఈ ఎన్నికల ఫలితాలతో మరోసారి స్పష్టమైందన్నారు. రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతోందన్నారు. ఆప్ ప్రభుత్వం తప్పుడు హామీలతో, అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడంతో ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారన్నారు.

## ఎన్నికల ఫలితాలపై స్పందించిన కేజ్రీవాల్



నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : ఢిల్లీ ఎన్నికల ఫలితాలు అధికార ఆప్ కు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సత్యేందర్ జైన్ వంటి అగ్రనేతలు ఓటమిపాలయ్యారు. ఈ ఘోర పరాజయంపై కేజ్రీవాల్ తొలిసారిగా స్పందించారు. ప్రజల తీర్పును వినమ్రంగా అంగీకరిస్తున్నామని, ప్రజా నిర్ణయాన్ని శిరసావహిస్తామని తెలిపారు. ఎన్నికల్లో విజయం అందుకున్న బీజేపీకి శుభాభినందనలు తెలుపుతున్నానని వెల్లడించారు. ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని, ఈ ఫలితాలతో తన స్ఫూర్తి దెబ్బతింటుందని భావించడంలేదని స్పష్టం చేశారు.

## "రసనిష్పత్తి" డాన్స్ థియరీ వర్క్‌షాప్




నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : తెలంగాణ బాలోత్సవం ఆధ్వర్యంలో "రసనిష్పత్తి" డాన్స్ థియరీ వర్క్‌షాప్ ఈరోజు (8 ఫిబ్రవరి 2025) ఉదయం 11 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం, షోయబ్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇందిరా పరాశరం అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా విచ్చేసిన డాఎం వేలూరి సుమిత్రా పార్థసారథి జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించారు.

రసనిష్పత్తి – నర్తనంలో భావ ప్రవాహం :

ఈ వర్క్‌షాప్‌లో "రసనిష్పత్తి" అనే అంశంపై సమగ్రంగా చర్చించారు. రాముడు, సీత, రావణాసురుడు, ద్రౌపది వంటి పాత్రలలో నర్తకులు ఎలా లీనమై ప్రదర్శన ఇవ్వాలి? ప్రేక్షకుల్లో ఏ విధంగా రసానుభూతి కల్గించాలి? అనే అంశాలను డాఎం సుమిత్ర హావభావాలతో విశదీకరించారు. 3 గంటలపాటు ఏకధాటిగా కొనసాగిన ఈ శిక్షణ తరగతిలో 20 మంది నాట్య గురువులు, 50 మంది శిష్యులు పాల్గొని, నృత్యంలో భావ ప్రకటనపై అమూల్యమైన మార్గదర్శనం పొందారు. నాట్య గురువులందరూ ఈ తరహా శిక్షణ తరగతులు ప్రతి నెలా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

# చదువుతోపాటు క్రీడలు అవసరం

యాదమరి: నివాస్ న్యూస్ ప్రతినిధి యాదమరి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 68వ రాష్ట్రస్థాయి అండర్ -17 కుస్తీ పోటీలను పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంత అవసరమన్నారు. అనంతరం క్రీడాపతాకాని ఎగురవేసి క్రీడాపోటీలను అట్టహాసంగా ప్రారంభించారు. అలాగే క్రీడాకారులను పరిచయం చేసుకుని కుస్తీ పోటీలను నాయకులు, అధికారులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి క్రీడాభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. క్రీడాకారుల పట్ల బాధ్యతతో వారిని ప్రోత్సహిస్తోందని గుర్తుచేశారు. యాదమరి మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్న అధికారులను, నాయకులను ఆయన అభినందించారు. విద్యార్థులకు క్రీడలు చాలా అవసరమని, మండలంలో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకునే క్రీడాకారులు ఉన్నారని తనకు తెలిసిన వెంటనే యాదమరిలో క్రీడాపోటీలు నిర్వహించేందుకు అవకాశం లేకపోయినా తానే చొరవ చూపి రెజ్లింగ్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయిలో క్రీడాపోటీలు జరిగితే మరికొంతమంది క్రీడాకారులు తయారు అయ్యే అవకాశం ఉందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వంతో పాటుగా తాను ఎప్పుడూ ముందుంటానన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారిని రుక్మిణికు శాలువ




కప్పి ఎమ్మెల్యే సత్కరించారు. టిడిపి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, అమరనాథ్ నాయుడు, చిత్రా నాయుడు, చిట్టిబాబు నాయుడు, మండల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతదేశ న్యాయ వ్యవస్థ ఎంతోధృడమైనది

మదనపల్లె .నివాస్ న్యూస్ ప్రతినిధి అర్బన్ భారతదేశ న్యాయవ్యవస్థ ఎంతో దృఢమైందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సరసా వెంకటనారాయణ భట్టి పేర్కొన్నారు. శనివారం మదనపల్లిలోని కోర్టు సముదాయంలో నూతనంగా నిర్మించిన అడిషనల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్)కోర్టు భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని మదనపల్లె బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ దేశచరిత్రలో మదనపల్లి పట్టణానికి ప్రత్యేక గుర్తింపు ఉందని, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జాతీయ గీతం జనగణమనను ప్రసిద్ధిగాంచిన బి.టి.కళాశాలలో బెంగాలీ నుంచి ఆంగ్లంలోకి తర్జుమా చేశారని గుర్తుచేశారు. భారత రాజ్యాంగం 470 ఆర్టికల్స్, 106 రాజ్యాంగ సవరణ చట్టాలు కలిగి ఉందన్నారు. వీటికి న్యాయవ్యవస్థతో సంబంధం ఉందనారు. ముఖ్యంగా ఆర్టికల్ 14 దేశ పౌరుల సమానత్వాన్ని తెలియజేస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు సర్వోన్నతమైందన్నారు. దేశ న్యాయవ్యవస్థకు సంబంధించి సర్వహక్కులు సుప్రీం కోర్టుకు ఉంటాయన్నారు. దేశంలోని హైకోర్టులు, జిల్లా కోర్టులు సుప్రీం కోర్టు ఆదేశానుసారం పనిచేస్తాయని అన్నారు. న్యాయవ్యవస్థపై దేశ ప్రజలకు మరింత నమ్మకం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇది జరగాలంటే కేసులను త్వరితగతిన పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గతంలో ఎంతోమంది ప్రధాన న్యాయమూర్తులు సుప్రీంకోర్టు ఔన్నత్యాన్ని పెంపొందించారని తెలిపారు. అదే స్ఫూర్తితో ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తులు పనిచేయడం దేశ న్యాయవ్యవస్థకు గర్వకారణమని అన్నారు. భారత రాజ్యాంగం, న్యాయవ్యవస్థ పరస్పర సహకారంతో దేశప్రతిష్ఠ పెంచుతున్నాయని కితాబిచ్చారు. ముఖ్యంగా మదనపల్లెలో తన చిన్ననాటి జ్ఞాపకాలు, విద్యాభ్యాసం, కళాశాల, లాయర్‌గా ప్రాక్టీస్, తన గురువులు అందించిన ప్రోత్సాహాన్ని సుప్రీంకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ సరసా వెంకటనారాయణ భట్టి గుర్తు చేశారు. అనంతరం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ మదనపల్లెకు ఎంతో ఘన చరిత్ర ఉందని, ఈ ప్రాంతానికి రావడం తనకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. మదనపల్లి కోర్టు సముదాయంలో ఉన్న మేజిస్ట్రేట్ కోస భవనం పూర్వం



ఎంతో నైపుణ్యంగా రాతి కట్టడంతో కట్టారని, ఆ భవనాన్ని యథా స్థితిలో ఉంచి, భవనం పైనే మరో కొత్త భవనం ఏర్పాటు చేసి ఇస్తామని తెలిపారు. ఇక్కడి ప్రజలు ఎంతో ఆప్యాయంగా తమకు స్వాగతం పలికారని, కుటుంబ సమేతంగా ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ ఇక్కడే జనగణమన ఆలపించడం, జిడ్డుకృష్ణమూర్తి ఈ ప్రాంతవాసి కావడం, బిటి కళాశాల ఉండడం, ఇంత ఘన చరిత్ర ఉన్న మదనపల్లెలో కోర్టు భవనం ప్రారంభించడం జ్ఞాపకంగా ఉంటు ందన్నారు. ప్రశాంతతకు మారుపేరైన మదనపల్లెకు న్యాయపరమైన ఎలాంటి అవసరాలు కచిచ్చితంగా పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో హైకోర్టు జడ్జిలు జస్టిస్ బి.కృష్ణమోహన్, జస్టిస్ టిసిడి శేఖర్ , బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొట్లి వెంకటర మణారెడ్డి, చిత్తూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ జడ్జి భీమారావు, బార్ అసోసియేషన్ సభ్యులు సుప్రీంకోర్టు న్యాయమూర్తి, ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో రెండవ అదనపు జిల్లా జడ్జి జస్టిస్ అబ్రహామ్, ఇతర కోర్టుల న్యాయమూర్తులు వెంకటేశ్వర్ నాయక్, సిరీష్, విజయకుమార్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, అడిషనల్ ఎస్పి వెంకటాద్రి, తహశీల్దార్ ధనుంజయులు, సిఐలు సత్యనారాయణ, కళా వెంకటరమణ, ఎరిషా వల్లి, రామచంద్ర, ఎస్ఐలు పాల్గొన్నారు.

# కోడ్ అమలు ఇలాగేనా..!

ఏలూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమలులో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జనవరి 29 నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. కోడ్ అమల్లోకి వచ్చి పది రోజులు గడిచిపోతున్నా ఇప్పటికీ పట్టణాలు, పల్లెల్లో అధికార పార్టీ ఎంఎల్‌ఎ, ఎంపీలతో కూడిన ఫ్లెక్సీలను, బోర్డులను తొలగించడంగాని, ముసుగు వేయడంగాని చేయని పరిస్థితి నెలకొంది. అసలు ఎన్నికల కోడ్ అమలులో ఉందా అనే అనుమానాలు అందరిలోనూ నెలకొన్నాయి. ఏలూరు నగరంతోపాటు దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం విజయరాయి, నడిపల్లి, రామచంద్రపురం, రాయన్నపాలెం వంటి గ్రామాల్లో ఇప్పటికీ స్థానిక ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్, ఎంపీ పుట్టా మహేష్‌కుమార్, సిఎం, డిప్యూటీ సిఎంల ఫొటోలతో కూడిన ఫ్లెక్సీలు పెద్దఎత్తున అలానే ఉన్నాయి. ఇక్కడే కాదు.. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఇతర నియోజకవర్గాల్లోనూ చాలాచోట్ల ఇదే పరిస్థితి నెలకొంది. జనవరి 29న తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. వెంటనే ఏలూరు జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెట్రిసెల్వి మీడియా సమావేశం ఏర్పాటు చేసి పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించారు. షెడ్యూల్ విడుదల రోజు నుంచి కోడ్ అమల్లోకి వచ్చినట్లు ప్రకటించారు. మార్చి మూడో తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ఈ నెల పదో తేదీ సోమవారంతో నామినేషన్ల ప్రక్రియ సైతం ముగియనుంది. ఇప్పటి వరకూ 20 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఎన్నికలు సజావుగా సాగాలంటే ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) సక్రమంగా అమలు కావాలి. లేకపోతే అధికార పార్టీకి చెందిన నేతలతోపాటు ఇతర శక్తులు ఇష్టానుసారంగా రెచ్చిపోయే అవకాశం ఉంది. కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే రాజకీయ పార్టీల నేతల విగ్రహాలకు ముసుగులు వేయడం, రాజకీయ నేతల ఫొటోలతో కూడిన ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లను తొలగించడం చేయాలి. కోడ్ అమల్లోకి వచ్చి పది రోజులు దాటినా ఇప్పటికీ ఆ ప్రక్రియను అధికారులు పూర్తి చేయలేదు. ఏలూరు పట్టణంలో రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేసినప్పటికీ హోర్డింగులు వంటి వాటిని పూర్తిస్థాయిలో తొలగించలేదు. ఇక గ్రామాల్లో పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. సొసైటీలు, సచివాలయాల ముందు సైతం పెద్దఎత్తున ఫ్లెక్సీలు ఇప్పటికీ అలానే ఉన్నాయి. ఎంఎల్‌ఎ, ఎంపీల ఫ్లెక్సీల జోలికెళ్లేందుకు అధికారులు వెనుకాడుతున్న పరిస్థితి ఉంది. ఎన్నికల కోడ్ అమలులో అధికారుల తీరు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల కోడ్ అమలులో తీవ్ర నిర్లక్ష్యం నెలకొనడంతో ఎన్నికలు దగ్గరపడే కొద్ది పరిస్థితి ఏవిధంగా ఉంటుందనే




చర్చ జనాల్లో నెలకొంది. మా గ్రామంలో పోస్టర్లు, ఫ్లెక్సీలు అలానే ఉన్నాయంటూ ఒకరికొకరు ఫోన్లు చేసుకుని మాట్లాడుకునే పరిస్థితి కనిపిస్తోంది. ఈ ఎన్నికల్లో అధికార టిడిపి తమ అభ్యర్థిని బరిలో నిలిపింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి ఎనిమిది నెలలైంది. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి ఓటమి చెందితే ప్రభుత్వ పనితీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇప్పటికే సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి డివి.రాఘవులు గట్టి పోటీదారుగా ఉన్నారు. 2019 మార్చిలో జరిగిన ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల్లో ఇక్కడ పిడిఎఫ్ అభ్యర్థి ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐవి) గెలిచిన సంగతి అందరికీ తెలిసిందే. ఎంఎల్‌సి ఎన్నికల్లో తొలిసారి పిడిఎఫ్ అభ్యర్థి కచ్చా జార్జి విక్టర్ గెలుపొందారు. దీంతో తమ సర్వశక్తులు ఒడ్డి పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని టిడిపి, కూటమి నేతలు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఎంఎల్‌ఎలకు, నియోజకవర్గ పరిశీలకులకు బాధ్యతలు అప్పగించారు. వారంతా నియోజకవర్గాల్లో కలియ తిరుగుతున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు తీవ్ర ప్రయత్నాలు సాగే పరిస్థితి కన్పిస్తోంది. ఇప్పుడే ఎన్నికల కోడ్ సరిగా అమలు చేయని అధికారులు, ఎన్నికలు సజావుగా నిర్వహిస్తారా అనే అనుమానాలు నెలకొన్నాయి. ఎన్నికల కోడ్ అమలులో అధికారులు నిబంధనల ప్రకారం వ్యవహరించాలని అంతా కోరుతున్నారు. కోడ్ ఉల్లంఘనలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదులు ఇచ్చేందుకుసైతం చాలామంది సిద్ధమవుతున్నారు.

# బోర్డులు పెట్టేశారు.. పీకి పారేశారు

పాలకొండ :నివాస్ న్యూస్ ప్రతినిధి స్థానిక నగర పంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయి. కొంతమంది అక్రమార్కులు స్థలాలను దర్జాగా దోచుకుంటున్నారు. లక్షలాది రూపాయల విలువైన స్థలాలను అమ్ముకుంటున్నారు. అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడంతో రిజిస్ట్రేషన్లు కూడా చేసి లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయి. నగర పంచాయతీలో గ్రామ కంఠం పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలను దర్జాగా ఆక్రమించుకుంటున్నారు. తప్పుడు సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. పట్టణంలోని సిరి పోతున్న వీధి దగ్గరలో 479 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వం స్థలం క్రియ విక్రయాలు జరిగిపోతున్నాయి. దీనిపై అధికారులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరించడం పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ స్థలంలో ఇది నగర పంచాయతీ స్థలంగా బోర్డులు పెట్టినప్పటికీ ఒక పూటలోనే బోర్డులను తొలగించి ఇష్టనుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు. దీనిపై అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎవరు ఆక్రమించినా చర్యలు తప్పవు : కమిషనర్‌నగర పంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ భూములను ఎవరు ఆక్రమించినా కఠిన చర్యలు తప్పవని కమిషనర్ సర్వేశ్వరరావు హెచ్చరించారు.




ప్రభుత్వ స్థలం ఆక్రమణలకు గురైన స్థలం దగ్గర నగర పంచాయతీ బోర్డులు పాడుతున్న నగర పంచాయతీ సిబ్బంది ఎవరైనా ప్రభుత్వ స్థలాలు అక్రమాలు జరిగితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు.

# విద్యార్థులకు ఆలోచనలకు పదును పెట్టాలి

తాడేపల్లిగూడెం :నివాస్ న్యూస్ ప్రతినిధి విద్యార్థులు తమ ఆలోచనలకు పదును పెడితే ఎన్నో అద్భుతాలను సృష్టించవచ్చని నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్, ప్రొఫెసర్ డాక్టర్ ఎన్‌వి.రమణారావు సూచించారు. నిట్‌లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉల్కన్ జీ కల్చరల్ పేస్ట్ 2К25 కార్యక్రమం శనివారం రాత్రితో ముగిసింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రమణారావు మాట్లాడుతూ దేశాన్ని నడిపించే సాంకేతికత రథసారధులు విద్యార్థులేనని తెలిపారు. వినూత్న ఆలోచనలు అంకురించడానికి విద్యాలయాలు చక్కటి వేదికలని చెప్పారు. చదువుతో పాటు ఆటలైనా, పాటలైనా, కళలైనా మనసుపెట్టి నిరంతరం సాధన చేస్తే లక్ష్యాలను సులువుగా చేరుకోవచ్చని సూచించారు. విజ్ఞానం, వినోదం కూడా ముఖ్యమేనని తెలిపారు. విద్యార్థులు అవకాశాల కోసం ఎదురుచూడకుండా ఉద్యోగాలను సృష్టించే స్థాయికి ఎదగాలన్నారు. నూతన సాంకేతికతలపై




పట్టు సాధించడంతోపాటు దేశం గర్వించే పరిశోధనలను చేపట్టాలన్నారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే శక్తి, సామర్థ్యాలను పెంచుకోవాలని చెప్పారు. విద్యార్థుల నూతన ఆవిష్కరణలు ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేలా ఉండాలని వివరించారు. అనంతరం విద్యార్థుల ఆటపాటలు, నృత్యాలతో సభా ప్రాంగణం పరవశించిపోయింది. ఉదయం విద్యార్థులు నిర్వహించిన ఉల్కన్ జీ కార్యక్రమాలను తిలకించేందుకు గూడెం చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన కళాశాలలు, పాఠశాలల నుంచి విద్యార్థులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డీన్‌లు డాక్టర్ కె.హిమబిందు, డాక్టర్ జిబి.వీరేష్ కుమార్, అసోసియేట్ డీన్ డాక్టర్ తలారి రేష్మా, ఆచార్యులు రాజేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# ఒడిశా సిఎం వ్యాఖ్యలపై ఐద్వా నిరసన

రామభద్రపురం :నివాస్ న్యూస్ ప్రతినిధి గిరిజన మహిళలపై ఒడిశా సిఎం మోహన్ చరణ్ మార్ఝీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఐద్వా ఆధ్వర్యాన శనివారం స్థానిక సంతతోట వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి రమణమ్మ మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించాల్సిన ముఖ్యమంత్రి ఈ విధంగా మాట్లాడుతున్నారంటే దేశంలో గాని, రాష్ట్రంలో గాని మహిళలకు ఎలాంటి రక్షణ కల్పిస్తారో అర్థమవుతుందని ఆగ్రహించారు. గిరిజన మహిళల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడటం సరైనది కాదని, ఆయన వెంటనే మహిళలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత




మణిపూర్ సంఘటనతో పాటు దేశవ్యాప్తంగా మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న అత్యాచార సంఘటనలు రోజురోజుకీ పెరుగుతూనే ఉన్నాయన్నారు. మనువాద సిద్ధాంతాన్ని తీసుకొచ్చి మహిళలు వంటింటికే పరిమితం అవ్వాలని, ఎలాంటి దుస్తులు ధరించాలో వంటి ఆంక్షలు పెట్టి, చులకనగా చూసే సంస్కృతి పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు భవాని, తవుడమ్మ, లక్ష్మి, పావని, సిఐటియు మండల కార్యదర్శి బలస శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# అభివృద్ధే ధ్యేయం : కోండ్రు

రాజాం:నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. శనివారం రాజాంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి సుమారు 80 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజాం నియోజకవర్గంలో 50 నుండి రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. మెయిన్ రోడ్డు నిర్మాణం పనులకు ఇప్పటికే రూ. 11 కోట్లు మంజూరయ్యాయని, పనులు జరుగుతున్నాయని తెలిపారు. వివిధ ఆస్పత్రుల్లో



చికిత్స పొందుతున్న పేదకుటుంబాలకు చెందిన ముగ్గురు రోగులకు సిఎం సహాయ నిధి నుంచి చెక్కులను అందజేశారు. అంతకాపల్లిలో మజ్జి గౌరీ అమ్మవారిని దర్శించుకున్నారు.

# ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ ప్రారంభం

పూసపాటిరేగ నివాస్ న్యూస్ ప్రతినిధి మండలం కొప్పెర్ల గ్రామంలో రోటర్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ రీ సైక్లింగ్ యూనిట్ ను రాష్ట్ర మంత్రి చిన్న మధ్యతరహా పరిశ్రమల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం మాధవి , మార్క్ ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలతో మానవ మనుగడకు ఎంతో ముప్పు ఉందన్నారు. ప్లాస్టిక్ రీసైకిలింగ్ చేయడం ద్వారా ఎంతో ఉపయోగం అన్నారు.



కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ బుర్లె శ్రీధర్ , టిడిపి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు ఆకిరి ప్రసాదరావు, రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ పసుపునకు అంతర్జాతీయ ఖ్యాతి

సీతంపేట:నివాస్ న్యూస్ ప్రతినిధి సీతంపేట ఏజెన్సీ పసుపుకు అంతర్జాతీయ ఖ్యాతి ఉంది. గిరిజనులు ఆరుగాలం శ్రమించి సేకరించిన ఉత్పత్తుల్లో పసుపు ఒకటి. ఇది గిరిజనులకు కొంతమేర ఆర్థిక చేయూతనిస్తుంది. ఏజెన్సీలో పసుపు ప్రకృతి సిద్ధంగా తయారవుతుంది. అందుకే దీనికి అంతర్జాతీయ ఖ్యాతి పలుకుతుంది, పసుపు రంగు, రుచి, ఛాయా ఉంటుంది. ఎటువంటి రసాయనాలు లేకుండా ప్రకృతి సహజ సిద్ధంతోనే పండిస్తారు. అలాంటి పసుపుకు మార్కెట్ ధర లేకపోవడంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. ఏజెన్సీ పసుపు కొనుగోలు చేయడానికి మైదాన వ్యాపారులు ఎగబాకుతారు. ఐటిడిఎ పరిధిలో 3,786మంది రైతులు 6,886 ఎకరాల్లో పసుపు సాగు చేస్తున్నారు. అయితే కొండపోడు భూములు ఏప్రిల్, మే నెలలో పసువు దుంపలు నాటుతారు. రెండేళ్ల తర్వాత పంట దిగుబడి వస్తుంది. తయారు చేసే విధానందిగుబడి వచ్చిన పసుపు దుంపలను తవ్వి కడిగి నున్నగా కాడలు కట్ చేస్తారు. పెద్ద అండాలో ఉడకబెట్టి బాగా ఎండ బెట్టి ఆ తరువాత రోడ్డుపై రంగ దిస్తారు. అప్పుడు పెట్టి విక్రయిస్తారు. గతంలో ప్రోత్సాహం కింద ఐటిడిఎ నుంచి పసుపు విత్తనాలు పాలిష్ యంత్రాలు పెట్టుబడి ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు.మార్కెట్ ధర లేకగిరిజనులు శ్రమించి తయారు చేసిన పసుపును ఎత్తైన కొండలపై నుంచి మోసుకొని



సంతకు తెచ్చి కావిడిల చొప్పున విక్రయిస్తారు. దీన్ని మైదాన ప్రాంత వ్యాపారులు, దళారులు కారుచౌకగా కావిడి పసుపు వెయ్యి రూపాయల్లోపే విక్రయిస్తున్నారు. ఒక కావిడి పసుపు సుమారు 25 కేజీల నుండి 30 వరకు ఉంటుంది. విడివికెల ద్వారా తూతూ మంత్రంగా కొనుగోలు చేస్తున్నారని, గిరిజన సహకార సంస్థ అయితే అస్సలు కొనుగోలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ మాదిరిగా ప్రభుత్వమే పసుపు కొనుగోలు చేసి మార్కెట్ ధర కల్పించాలని కోరుతున్నారు.సహజసిద్ధంగా తయారు చేస్తాంపసుపును రసాయినిక ఎరువులు వినియోగించకుండా ప్రకృతి సహజసిద్ధంగా మేమే తయారు చేస్తాం. అందువల్లే పసుపుకు మంచి వాసన, ఛాయా వస్తుంది. ఎం.రైకన్న, దుంబంగివలసజిసిసి కొనుగోలు చేయాలికష్టపడి పండించిన పసుపుకు మార్కెట్ ధర లేకపోవడంతో మాకు కష్టమే మిగులుతుంది.

# నివాస్ న్యూస్ సినిమా

## అందాల మీను కవర్ స్టిల్ చూశారా!



'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి ఈ ఏడాది మరిన్ని పెద్ద సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. సినిమాతో కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి ఈ ఏడాది మరిన్ని పెద్ద సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. 2025ను ఆరంభంలోనే బిగ్గెస్ట్ సక్సెస్‌తో ప్రారంభించింది. గత ఏడాది సంక్రాంతికి వచ్చిన 'గుంటూరు కారం' సినిమాలో సెకండ్ హీరోయిన్ పాత్రలో కనిపించడంతో పాటు, ఆ సినిమా పెద్దగా ఆడకపోవడంతో జనాలు ఈ అమ్మడిని పట్టించుకోలేదు. కానీ లక్కీ భాస్కర్‌లో మంచి నటనతో పాటు, ఆ సినిమాకు హిట్ టాక్ దక్కడం వల్ల వరుసగా ఆఫర్లు దక్కాయి. లక్కీ భాస్కర్ సమయంలోనే మట్కా సినిమాతో ఫ్లాప్‌ని చవి చూసింది. 8 నెలల పాటూ అన్నీ మానేశా: నిఖిల్ గత ఏడాది 'లక్కీ భాస్కర్' సినిమాతో విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి, ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సక్సెస్‌ను సొంతం చేసుకుంది. తక్కువ సమయంలోనే రెండు పెద్ద విజయాలను సొంతం చేసుకున్న నేపథ్యంలో టాలీవుడ్‌లో ఈ అమ్మడు మోస్ట్ బిజీ హీరోయిన్‌గా మారే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే నవీన్ పొలిశెట్టి హీరోగా రూపొందుతున్న సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఆ సినిమాకు సంబంధించిన టీజర్ ఇటీవల విడుదల అయ్యింది. అనగనగా ఒక రాజుతో మీనాక్షి మరో విజయాన్ని తన ఖాతాలో ఇదే ఏడాది వేసుకునే అవకాశాలు ఉన్నాయి. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న సంక్రాంతికి వస్తున్నాంతో ఈ అమ్మడి పారితోషికం అమాంతం పెరిగిందట. 'ఊర్వశి ఊర్వశి' ఆలాపన సినిమాలతోనే కాకుండా అప్పుడప్పుడు ఇలా అందాల ఆరబోత ఫోటో షూట్స్‌తోనూ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటుంది. తాజాగా ప్రముఖ మ్యాగజైన్ %జీఖీఔ% కవర్ పేజ్‌పై పూజా హెగ్డే కన్నుల విందు చేసింది. స్టైలిష్ గాగుల్స్‌తో విభిన్నమైన ఔట్ ఫిట్‌తో క్లోజప్‌లో ఈ అమ్మడి అందాల ఆరబోత అదిరి పోయింది. ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ ఐకాన్‌గా ఈ కవర్‌పై మీనాక్షి చౌదరి కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## 'శబ్దం' రిలీజ్‌కి రెడీ



వైశాలి'తో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివ ళగన్‌లు రెండోసారి మరో ఇంట్రెస్టింగ్ సూపర్‌నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్దం' కోసం చేతులు కలిపారు. 7జి ఫిల్మ్స్ శివ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజా మేకర్స్ 'శబ్దం' రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రం ఈనెల 28న తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషలలో ఒకేసారి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల అవుతుందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'వైశాలి'లో 'వాటర్' హర్రర్ ఎలిమెంట్‌తో అందరినీ ఆకట్టుకున్న దర్శకుడు అరివజగన్ ఈ సినిమాలో 'సౌండ్' అనే సూపర్ నేచురల్ ఫ్యాక్టర్‌గా ఉపయోగించారు. లక్ష్మీ మీనన్ ఈ సినిమాలో హీరోయిన్. సిమ్రాన్, లైలా, రెడిన్ కింగ్స్లీ, ఎంఎస్ భాస్కర్, రాజీవ్ మీనన్ వంటి ప్రముఖ నటులు ఈ చిత్రంలో నటిస్తున్నారు. 7జి ఫిల్మ్స్ శివ తమిళ చిత్ర పరిశ్రమలో 225కి పైగా చిత్రాలను పంపిణీ చేసి 'ద్రౌపది, రుద్ర తాండవం' వంటి చిత్రాలకు సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ భారీ బడ్జెట్ చిత్రంతో పూర్తి స్థాయి నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. ఇది ఇప్పటివరకు ఆది కెరీర్‌లోనే తొలి భారీ బడ్జెట్ చిత్రం. ఈ చిత్రం అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మితమైంది. ప్రేక్షకులకు హర్రర్ స్టయిల్‌లో కొత్త తరహా సినిమా అనుభవాన్ని అందిస్తుంది. సంగీత దర్శకుడు తమన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఈ సినిమా 'సౌండ్' ఆధారంగా తెరకెక్కడంతో, ఈ చిత్రానికి అవుట్ స్టాండింగ్ ఆడియోగ్రఫీని టి. ఉదరుకుమార్ సమకూర్చారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులుతుది దశకు చేరుకునాయి. ప్రేక్షకులు గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని పొందేలా విజువల్ ఎఫెక్ట్స్, సౌండ్ ఎఫెక్ట్స్ ఉండబోతున్నాయి. ఈ చిత్రం ఎన్ సినిమాస్ ద్వారా ఆంధ్ర, తెలంగాణలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది అని చిత్ర బృందం తెలిపింది. 'ఇప్పటివరకు భిన్న సినిమాలు, భిన్న పాత్రలు పోషించా. వాటికి భిన్నంగా ఇందులో నా పాత్ర ఉంటుంది. ఇలాంటి మంచి సినిమాతో మరోమారు దర్శకుడు అరివళగన్‌తో పని చేయడం ఆనందంగా ఉంది. ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకులకు సరికొత్త అనుభతినిస్తుందని కచ్చితంగా చెప్పగలను' అని హీరో ఆదిపినిశెట్టి చెప్పారు. ఈ చిత్రానికి డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: అరుణ్ బత్మనాబన్, ఎడిటర్: సాబు జోసెఫ్, ఆర్ట్ డైరెక్టర్ : మనోజ్ కుమార్.

## తెర కోసం ఏడ్చినా తట్టుకోలేను.. ఖుషీపై జాన్వీ ప్రేమ!



నటన వేరు.. రియాలిటీ వేరు. ఏదైనా తట్టుకోలేని బాధ కలిగితే ఏడ్వటం సహజం. ఇక నటిగా సన్నివేశం కోసం ఏడ్వాల్సి రావొచ్చు ఏదైనా తట్టుకోలేని బాధ కలిగితే ఏడ్వటం సహజం. ఇక నటిగా సన్నివేశం కోసం ఏడ్వాల్సి రావొచ్చు. కానీ తన గారాల చెల్లెలు ఖుషి కపూర్ తెర కోసం ఏడ్చినా తాను తట్టుకోలేనని అంది జాన్వీకపూర్. అంతేకాదు తన సోదరి ఖుషీకపూర్ కి జాన్వీ స్వీట్ వార్నింగ్ ఇచ్చింది. ఖుషి నటించిన మొదటి పెద్దతెరచిత్రంలవ్ యాపాఈ ఫిబ్రవరి 7న విడుదలవుతుండగా, తన సోదరి కోసం జాన్వీ కపూర్ కూడా ప్రచార సాయం చేస్తోంది. డెబ్యూ నటి సినిమాకి ఆశించిన బజ్ లేకపోవడంతో జాన్వీ ప్రచారం పరంగా మరింత హీట్ పెంచడం ద్వారా యూత్ ని ఆకర్షించాలని ప్రయత్నిస్తోంది. 'ఊర్వశి ఊర్వశి' ఆలాపన ఓవైపు రామ్ చరణ్- బుచ్చిబాబు ఆర్.సి 16సినిమా కోసం షూటింగ్ కి వెళుతున్నా కానీ, మరోవైపు తన చెల్లెలు ఖుషికపూర్ డెబ్యూ సినిమా ప్రమోషన్స్ కోసం జాన్వీ సమయాన్ని కేటాయిస్తోంది. జాన్వీ తాజా పోస్ట్ లో ఖుషీ గురించి ఇలా వ్యాఖ్యానించింది. ఎంత కష్టమైనా కానీ నీకు నచ్చిన దాన్ని చాలా నిజాయితీగా, శ్రద్ధగా చేస్తున్నందుకు నిన్ను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది. వినోదం, హాస్యంతో పాటు ఎమోషనల్ సన్నీవేశాలతో కూడిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రం రేపటి నుంచి అన్ని థియేటర్స్‌లో సందడి చేస్తుంది.

## అందితే జుట్టు...అందకపోతే కాళ్లు!



లైగర్‌లో నటించినందుకు అనన్య పాండేకి బాలీవుడ్‌లో మంచి ఆఫర్లు సైతం మిస్ అయ్యాయి అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్. విజయ్ దేవరకొండ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన 'లైగర్' సినిమా తీవ్రంగా నిరాశ పరచింది. పాన్ ఇండియా రేంజ్‌లో విడుదలైన లైగర్ సినిమా అట్టర్ ఫ్లాప్ ప్రాజెక్ట్‌ల్లో ఒకటిగా మిగిలి పోయింది. పూరి జగన్నాథ్ గత చిత్రాలు ఇడియట్, పోరికి రేంజ్‌లో హిట్ అవుతుందని భావించిన లైగర్ సినిమా డిజాస్టర్‌గా నిలవడంతో విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ తీవ్ర నిరుత్సాహంకు గురి అయ్యారు. ఆ సినిమా వల్ల పూరి జగన్నాథ్ కెరీర్ మరింతగా ఇబ్బందుల్లో పడ్డట్లు అయ్యింది. లైగర్‌లో నటించినందుకు అనన్య పాండేకి బాలీవుడ్‌లో మంచి ఆఫర్లు సైతం మిస్ అయ్యాయి అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్. 'ఊర్వశి ఊర్వశి' ఆలాపన ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో అనన్య పాండే మాట్లాడుతూ.. లైగర్ సినిమాను తన తండ్రి చంకీ పాండే చెప్పడం వల్ల చేశాను అంది. సినిమా విషయంలో స్పష్టత లేకపోవడంతో చేయకుండా ఉండటం మంచిదని తాను భావించాను. కానీ పెద్ద దర్శకుడు, పెద్ద హీరో కావడంతో హిట్ అయితే మంచి ఫ్యూచర్ ఉంటుందని భావించి నాన్న ఒప్పించారని ఆ ఇంటర్వ్యూలో అనన్య పాండే చెప్పుకొచ్చింది. అదే విషయాన్ని గురించి తాజాగా చంకీ పాండే స్పందించారు. లైగర్ ఫలితం చాలా నిరుత్సాహానికి గురి చేసిందని, ఆ సినిమాపై నమ్మకంతో నటించమని తన కూతురుకు చెప్పానని ఆయన అన్నారు.´ంకీ పాండే మాట్లాడుతూ... లైగర్ సినిమా ఆఫర్ వచ్చిన సమయంలో అనన్యకు ఆసక్తి లేదు. సినిమా కథలో తాను చాలా చిన్న పిల్ల మాదిరిగా కనిపిస్తానేమో అని అనుమానించింది. అందుకే నా వద్దకు వచ్చి అడిగింది. ఆ సమయంలో నేను ఆమెకు నచ్చ చెప్పి చేసేందుకు ఒప్పించాను. ఇది ఒక బిగ్ ప్రాజెక్ట్ కనుక తప్పకుండా చేయమని నేను చెప్పాను. ఆ ప్రాజెక్ట్ సక్సెస్ అయితే తప్పకుండా మంచి పేరు వస్తుందని నేను భావించాను. అదే విషయాన్ని ఆమెతో చెప్పిన సమయంలో ఒప్పుకుంది. తీరా చూస్తే ఏదైతే అనన్య ఊహించిందో అదే జరిగింది. సినిమాలో ఆమె లుక్ విషయంలో, పాత్ర విషయంలో విమర్శలు వచ్చాయని చంకీ పాండే అన్నారు. లైగర్ సినిమాను ఒప్పుకోమని నేను చెప్పడం అనేది పెద్ద తప్పుడు నిర్ణయం. ఆ సినిమాలో అనన్య నటించకుండా ఉండాల్సిందని చంకీ పాండే అన్నారు. అయితే కెరీర్‌లో అన్ని సక్సెస్‌లు దక్కవని, కొన్ని సార్లు తప్పనిసరి పరిస్థితుల్లో ఫ్లాప్‌లు పడుతూ ఉంటాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. తప్పకుండా బాలీవుడ్‌లో అనన్య పాండేకి మంచి అవకాశాలు వస్తాయనే నమ్మకంను చంకీ పాండే వ్యక్తం చేశారు. ముందు ముందు బాలీవుడ్‌లో ఆమె ఏ సినిమా ఒప్పుకోవాలన్నా తన నిర్ణయం మాత్రం ఉండదని, ఆమె పూర్తి స్వేచ్ఛతో, ఆసక్తితో ఎంపిక చేసుకోవాల్సిందే అని చంకీ పాండే అన్నారు.

# నివాస్ న్యూస్ Sports

## ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ కొత్త జెర్సీ..



హైదరాబాద్: ఈ నెల 19 నుంచి పాకిస్థాన్, దుబాయ్ వేదికలలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఇక ఈ టోర్నీ నిర్వహణకు దాయాది దేశం అన్ని ఏర్పాట్లు చేసుకుంటోంది. ఇందులో భాగంగా ఇటీవల గడాఫీ స్టేడియాన్ని సిద్ధం చేసిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) అదే స్టేడియంలో శుక్రవారం నాడు తమ జట్టు కొత్త జెర్సీ లాంచ్ ఈవెంట్‌ను కూడా నిర్వహించింది. స్టేడియంలో గ్రాండ్ గా ఈవెంట్ జరిగింది. ఈ సందర్భంగా పాక్ కొత్త కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్‌తో పాటు ఇతర క్రికెటర్లందరూ కొత్త జెర్సీ ధరించి స్టేడియంలో రచ్చ చేశారు. పాక్ క్రికెటర్లు మొదట జెర్సీ పైన స్వెట్టర్లు వేసుకొని స్టేడియంలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత ఆ స్వెట్టర్లను విప్పేసి, జెర్సీని రివిల్ చేశారు.

## మరోసారి తండ్రయిన పాట్ కమ్మిన్స్..

హైదరాబాద్: ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ భార్య బెకీ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఆమెకు 'ఈదీ' అని పేరు పెట్టినట్లు కమిన్స్ ఇన్‌స్టా ద్వారా తెలిపారు. కమిన్స్, బెకీ దంపతులకు ఇప్పటికే ఆల్బీ ఓ కూతురు ఉంది. మరోవైపు భార్య డెలివరీ నేపథ్యంలో శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు కమిన్స్ దూరమయ్యారు. అటు గాయం కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీలోనూ అతడు పాల్గొనడం లేదు.

## కోహ్లీ ఫ్యాన్స్ కు శుభవార్త చెప్పిన బ్యాటింగ్ కోచ్



హైదరాబాద్: టీమిండియా సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఇంగ్లండ్ తో తొలి వన్డేలో ఆడని సంగతి తెలిసిందే. కోహ్లీ మోకాలి నొప్పితో బాధపడుతున్నందున అతడిని తుది జట్టుకు ఎంపిక చేయలేదని కెప్టెన్ రోహిత్ శర్మ వెల్లడించాడు. రేపు (ఫిబ్రవరి 9) టీమిండియా-ఇంగ్లండ్ మధ్య రెండో వన్డే జరగనున్న నేపథ్యంలో కోహ్లీ ఫ్యాన్స్ కు బ్యాటింగ్ కోచ్ సితాంశు కోటక్ శుభవార్త చెప్పాడు. కోహ్లీ మ్యాచ్ ఫిట్ నెస్ తో ఉన్నాడని, ప్రాక్టీసు సెషన్ కు కూడా వచ్చాడని, ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆడాడని వెల్లడించాడు. కోహ్లీ రెండో వన్డేలో బరిలో దిగే అవకాశాలున్నాయని అన్నాడు. ఇక, కోహ్లీ టీమ్ లోకి వస్తే యశస్వి జైస్వాల్, శ్రేయాస్ అయ్యర్ లలో ఎవరిని జట్టు నుంచి తొలగిస్తారన్న ప్రశ్నకు మాత్రం సితాంశు కోటక్ సమాధానం దాటవేశాడు.

ఆ విషయం కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ చూసుకుంటారని దీనిపై తాను మాట్లాడలేనని వెల్లడించాడు.

## కేన్ విలియమ్సన్ మరో రికార్డు..



హైదరాబాద్ : న్యూజిలాండ్ స్టార్ క్రికెటర్ కేన్ విలియమ్సన్ మరో ఘనత అందుకున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో (టెస్టు, వన్డే, టీ20లు కలిపి) అత్యధిక పరుగులు చేసిన 17వ ఆటగాడిగా కేన్ నిలిచారు. ఇప్పటివరకు ఆయన 18,685 పరుగులు సాధించారు. ఈ క్రమంలో సౌతాఫ్రికా మాజీ ప్లేయర్ హషీమ్ ఆమ్లా (18,672) రికార్డును చెరిపేశారు. పాక్‌తో జరుగుతున్న వన్డేలో కేన్ ఈ ఫీట్ సాధించారు. ఈ జాబితాలో సచిన్ (34,357) అగ్ర స్థానంలో కొనసాగుతున్నారు.

## టీమిండియా ఆటగాళ్లకు వజ్రపు ఉంగరాలను బహూకరించిన బీసీసీఐ





హైదరాబాద్: టీమిండియా ఆటగాళ్లకు బీసీసీఐ వజ్రపు ఉంగరాలను బహూకరించింది. ఇటీవల నిర్వహించిన బీసీసీఐ అవార్డుల కార్యక్రమంలో ప్రత్యేకంగా తయారు చేయించిన ఈ ఉంగరాలను అందించింది. నీలం, బంగారు వర్ణ సమ్మేళనంతో ఉన్న ఉంగరం పైభాగంలో 'టీ20 ప్రపంచ చాంపియన్ ఇండియా' అన్న అక్షరాలతోపాటు అశోక చక్రం కూడా ఉంది. ఉంగరానికి ఇరు వైపులా ఆటగాళ్ల పేర్లు, జెర్సీ నంబర్లు, జట్టు ఎంత తేడాతో విజయం సాధించిందో కూడా చెక్కించారు. ఈ వజ్రపు ఉంగరాలను బహూకరణ వెనక పెద్ద కారణమే ఉంది. గతేడాది వెస్టిండీస్‌లో జరిగిన టీ20 ప్రపంచకప్‌లో రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు విజయం సాధించింది. దక్షిణాఫ్రికాతో ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్‌లో ఏడు పరుగుల తేడాతో విజయం సాధించిన భారత్ రెండోసారి టీ20కప్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఈ నేపథ్యంలో భారత జట్టుకు బీసీసీఐ రూ. 125 కోట్ల నగదు బహుమతిని ప్రకటించింది. అక్కడితో సరిపెట్టకుండా ఇప్పుడిలా వజ్రపు ఉంగరాలను కూడా బహూకరించింది.

## బిగ్ ట్విస్ట్.. టీమ్ ఇండియా టి20, వన్డే కెప్టెన్ మార్పు?

భారత క్రికెట్ క్రింట్రోల్ బోర్డు (బీసీసీఐ), సెలక్షన్ కమిటీ, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ముగ్గురిని ఉటంకిస్తూ ఇంగ్లిష్ మీడియా ఈ కథనం రాసుకొచ్చింది టి20, వన్డే ఫార్మాట్లకు కెప్టెన్ మార్పు.. అది కూడా గత ఏడాది వరకు కెప్టెన్ గా చేసిన ఆటగాడికి సారథ్య పగ్గాలు..? నేషనల్ మీడియా కథనాల ప్రకారం వన్డే ఫార్మాట్ కెప్టెన్ గా ఉన్న రోహిత్ శర్మ ను తప్పిస్తారట..? టి20లకు కూడా సూర్యకుమార్ యాదవ్ ను పక్కనపెడతరాట..? ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యాను ఈ రెండు ఫార్మాట్లకు కెప్టెన్ చేస్తారట. భారత క్రికెట్ క్రింట్రోల్ బోర్డు (బీసీసీఐ), సెలక్షన్ కమిటీ, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ముగ్గురిని ఉటంకిస్తూ ఇంగ్లిష్ మీడియా ఈ కథనం రాసుకొచ్చింది. వాస్తవానికి రోహిత్ టెస్టుల్లో విఫలం అవుతున్నందున ఆ ఫార్మాట్ లో అతడిని తప్పించి యువ ఓపెనర్ యశస్వి జైశ్వాల్ ను సారథి చేస్తారని ఇటీవలి ఆస్ట్రేలియా పర్యటన అనంతరం ఊహాగానాలు వచ్చాయి. రోహిత్ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని కూడా కథనాలు రాశారు. కానీ, ఇదేమీ జరగలేదు. జూన్ వరకు టెస్టులు లేనందున రోహిత్ ప్రకటన కూడా చేయనందున ఆ విషయం పక్కకుపోయింది. క్రికెట్ లో మళ్లీ.. అదీ పాక్ లో.. వన్డేల ంచి కూడా రోహిత్ తప్పుకొంటాడని ఓ దశలో అభిప్రాయం వ్యక్తమైంది.